సాక్షి
వైఎస్ఆర్ జిల్లా

గురువారం । 7 । సెప్టెంబర్ । 2023



అన్నదాతల ఆశలు కూల్చేశారు

ముదివేడు రిజర్వాయర్ పనులకు టీడీపీ అధినేత చంద్రబాబు పథకం ప్రకారం ట్రిబ్యునల్‌లో కేసు వేయించి అడ్డుకట్ట వేశారంటూ రైతులు మండిపడుతున్నారు. -8లో



నేత్రదానం.. మహాదానం

నేత్రదానం.. మహాదానమని కడప మేయర్ సురేష్ బాబు పేర్కొన్నారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ఏర్పాటు చేసిన మెగా కంటి వైద్య శిబిరం ముగిసింది. -8లో

గరిష్ఠం/కనిష్ఠం
27.2 /24.2

వాతావరణం

జిల్లాలో బుధవారం 24.2 – 27.2 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 1.8 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.
– కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

కడప కోటిరెడ్డిసర్కిల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డీడీయూజీకేవై పథకం ద్వారా ఉన్నతి స్కీమ్‌లో భాగంగా ఉపాధి హామీ పథకంలో ఐదేళ్ల లోపల వంద రోజులు పూర్తయిన కుటుంబాల్లోని నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ రీజినల్ కో ఆర్డినేటర్ సుబ్బరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు నెలల కాల వ్యవధిలో ఉచితంగా కంప్యూటర్ హార్డ్‌వేర్, ఎమెర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామన్నారు. ఇతర వివరాలకు 90630 82227 నెంబరులో సంప్రదించాలని కోరారు.

కడప రైల్వే స్టేషన్ ఇన్‌చార్జ్ మేనేజర్‌గా జిలానీ

కడప కోటిరెడ్డి సర్కిల్: ఎర్రగుంట్ల డిప్యూటీ ఎస్ఎంఆర్‌గా పని చేస్తున్న జిలానీని కడప రైల్వే స్టేషన్ ఇన్‌చార్జ్ మేనేజర్‌గా నియమిస్తూ రైల్వే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కడప స్టేషన్ మేనేజర్‌గా పని చేస్తున్న నరసింహారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఆయన స్థానంలో జిలానీని స్టేషన్ మేనేజర్‌గా నియమించారు.

జిల్లాలోని పలు మండలాల్లో వర్షం

కడప అగ్రికల్చర్: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా నాలుగు రోజుల నుంచి జిల్లాలో అక్కడక్కడా వర్షం పడుతూనే ఉంది. బుధవారం తెల్లవారుజామున జిల్లాలోని పలు మండలాల్లో వర్షం కురిసింది. ఇందులో దువ్వూరులో అత్యధికంగా 7.8 మి.మీటర్ల వర్షం కురిసింది. అలాగే సీకేదిన్నెలో 7.2, కమలాపురం, పెద్దముడియం, రాజుపాలెం మండలాల్లో 5.4, కడపలో 5.2, మైదుకూరులో 4.8, చెన్నూరు, ఖాజీపేటలో 3.2 , సిద్దవటంలో 3 , బద్వేల్, బి.మఠం, బికోడూరు, వీఎన్‌పల్లె, లింగాల మండలాల్లో 2.2 ఎంఎం, ప్రొద్దుటూరులో 1.8 ఎంఎం, జమ్మలమడుగు, కొండాపురం, సింహాద్రిపురం, పులివెందులలో 1.4 , చాపాడు 1.2 మి.మీ వర్షం కురిసింది.

తాళ్లపాకలో పవిత్రోత్సవాలు ప్రారంభం

రాజంపేట: పదకవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్లపాక లోని సిద్దేశ్వరాలయంలో బుధవారం పవిత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆలయ ఇన్‌స్పెక్టర్, గ్రామస్తులు పాల్గొన్నారు. వేదపండితులు భక్తవత్సలం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.

కళాకారుడి ప్రతిభ



క్యూబ్స్‌తో తీర్చిదిద్దిన షారుఖ్‌ఖాన్ ముఖచిత్రంతో క్యూబ్ ఆర్టిస్ట్ శ్రీచరణ్

వైవీయూ: కడప నగరానికి చెందిన క్యూబ్ ఆర్టిస్ట్ శ్రీచరణ్ బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్ చిత్రాన్ని తీర్చిదిద్దారు. బాలీవుడ్ చిత్రం జవాన్ సినిమా ఈనెల 7వ తేదీన దేశవ్యాప్తంగా విడుదల అవుతున్న నేపథ్యంలో 300 క్యూబ్స్ వినియోగించి 8 గంటల పాటు సమయాన్ని కేటాయించి షారుఖ్‌ఖాన్ ముఖచిత్రాన్ని రూపొందించాడు. 3 అడుగుల వెడల్పు, 4 అడుగల పొడవుతో చిత్రాన్ని తీర్చిదిద్దారు. కాగా ఈయన తరచుగా ప్రముఖుల చిత్రాలను క్యూబ్స్‌తో రూపొందిస్తూ గుర్తింపు పొందాడు.

9న జాతీయ లోక్‌అదాలత్



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గీతా

కడప అర్బన్: జిల్లావ్యాప్తంగా ఈనెల 9న జరుగబోయే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఎక్కువ కేసులను పరిష్కారమయ్యేలా కృషి చేయాలనీ ఇన్‌చార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, నాలుగవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి. గీతా అన్నారు. బుధవారం కడపలోని జిల్లా కోర్టు ఆవరణలో న్యాయసేవాసదన్‌లో ఎక్సైజ్ అధికారులు, చిట్‌ఫండ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి గీతా మాట్లాడుతూ సంబంధిత అధికారులు ఎక్కువ కేసులు పరిష్కరించేలా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 9న ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ డీఎల్ఎస్ఏ సెక్రటరీ, జడ్జి ఎస్.కవిత, ఎక్సైజ్ అధికారులు, చిట్‌ఫండ్ అధికారులు పాల్గొన్నారు.

పట్టణ వైద్యానికి పట్టం

కడప నగరం చిలకలబావి వీధిలో నివాసముంటున్న ఆదిల్‌కు కొద్ది రోజులుగా జ్వరం వస్తోంది. దీంతో అమ్మ పర్వీన్ మోచంపేటలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తన కుమారుడిని తీసుకొచ్చింది. ఆదిల్‌ను ఆ ఆసుపత్రి వైద్యురాలు అనితశ్రీ పరీక్షించింది. వైద్య పరీక్షల అనంతరం టైఫాయిడ్‌గా నిర్ధారించి, వైద్య సేవలు అందిస్తోంది. అందులో భాగంగా సెలైన్ బాటిల్ ఎక్కించింది. ఈ ఆసుపత్రుల్లో వైద్య సేవలన్నీ ఉచితంగా లభిస్తున్నాయని.. తమ లాంటి పేదలకు ఇలాంటి ఆసుత్రుల్లో మెరుగైన వైద్య సేవలు లభిస్తుండడంపై పర్వీన్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలకు డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి.



కడప మోచంపేటలోని డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ఇన్‌సెట్) ఆదిల్‌కు టైఫాయిడ్ జ్వరం రావడంతో సెలైన్ ఎక్కిస్తున్న డాక్టర్ అనితశ్రీ

- కార్పొరేట్ స్థాయిలో అర్బన్ హెల్త్
- అందుబాటులో వైద్యులు.. ఆధునిక వైద్య పరికరాలు
- 'డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం'తో పట్టణ వాసులకు ఆరోగ్య పట్టం

కడప రూరల్: ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. ప్రజల ముంగిటకే వైద్య సేవలు తీసుకొచ్చి కొత్త సంస్కరణలకు నాంది పలికింది. ఇందులో భాగంగా నగరాల్లో డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తే.. పల్లెల్లో డాక్టర్ వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేసింది. కాగా పట్టణాల్లో పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందుతున్నాయి. దీంతో స్థానికులు జ్వరం..మలేరియా ఏ జబ్బొచ్చినా ఉచితంగా వైద్య సేవలు పొంది ఆరోగ్యవంతులుగా మారుతున్నారు.

టీడీపీ పాలనలో అనారోగ్య కేంద్రాలుగా మారాయి....

గత తెలుగుదేశం పార్టీ పాలనలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు జిల్లాలో 15 మాత్రమే ఉండేవి. అవి కూడా సక్రమంగా పని చేయలేదు. మందులు నామ మాత్రంగా ఉండేవి. ఆ మందులు కూడా లభించేవి కాదు. వైద్య పరీక్షలు కూడా సక్రమంగా జరిగేవి కావు. దీంతో పట్టణ ప్రాంతాల్లో ఉండే ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం సన్నగిల్లింది. దీంతో వారంతా దాదాపుగా ప్రైవేట్ ఆసుపత్రుల బాట పట్టేవారు. అనారోగ్యంతో ఒళ్లు గుల్ల కావడంతో పాటు ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొని 'గుండె దడ'ను తెచ్చుకునే వారు.

30 కేంద్రాల్లో వైద్య సేవలు...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక వైద్య రంగం రూపు రేఖలను సమూలంగా ప్రక్షాళన చేశారు. ఎంతగా అంటే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ వైద్య రంగానికి పెద్ద పీట వేశారు. చారిత్రాత్మకంగా 'ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్'ను ప్రవేశపెట్టారు పట్టణ ఆరోగ్య కేంద్రాలను పెంచారు. 'డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర'గా మార్పు చేసి, నగర వాసులకు అత్యుత్తమ వైద్య సేలు లభించేలా చర్యలు చేపట్టారు. అలాగే కార్పొరేట్ స్థాయిలో కొత్త భవనాలను నిర్మించారు. ఒక కొత్త ఆసుపత్రి నిర్మానానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. అలాగే కండీషన్‌లో ఉన్న ప్రభుత్వ పాత భవనాలకు కూడా మరమ్మత్తుల కోసం రూ 20 లక్షలకు పైగా ఖర్చు పెట్టారు. కొత్త భవనాల నిర్మాణాలు ఆలస్యమైన చోట వైద్య సేవలకు ఆటంకం కలుగుతుందనే ఉద్దేశ్యంతో తాత్కాలింగా అద్దె భవనాల్లో వైద్య సేవలను ప్రారంభించారు. ఇలా ఏకకాలంలో 30 ఆసుపత్రుల ద్వారా జిల్లాలోని పట్టణ వాసులకు వైద్య సేవలు అందుతున్నాయి.

వైద్య సేవలు..పరికరాలు ఇలా...

ఇక్కడి ఆరోగ్య కేంద్రాల్లో ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో ఇక్కడికి వచ్చే రోగులకు వైద్య పరీక్షల ద్వారా ఆ నివేదిక ప్రకారం మెరుగైన వైద్య సేవలు..మందులు పొందుతున్నారు. వైద్య పరికరాలకు సంబంధించి ఇక్కడ రక్త కణాలను గుర్తించే సెల్ కౌంటర్, కొలెస్ట్రాల్, లివర్, కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అనలైజర్, శరీరంలోని సోడియం, పొటాషియంను పరిశీలించే ఎలక్ట్రోలస్(ఈ పరికరం చాలా చోట్ల ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ఉండదు), మలేరియా ఇతర వ్యాధులకు సంబంధించి రక్త కణాలను పరీక్షించే మైక్రోస్కోప్, రక్తం , సీరంను వేరు చేసే సెంట్రీ ఫీజ్ తదితర పరికరాలు ఉన్నాయి. అలాగే పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో బీపీ, షుగర్, దీర్ఘకాలిక వ్యాదులు, గర్భిణీ స్త్రీలు, అన్ని రకాల జ్వరాలు, వాంతులు, విరేచనాలు, గాయాలకు ఇతర వ్యాధులకు ప్రాథమిక వైద్య సేవలు లభిస్తాయి. అదేవిధంగా ఆసుపత్రి పని వేళల్లో మాత్రమే ఇన్ పేషెంట్స్‌గా అడ్మిట్ కావడానికి పడకల సదుపాయం ఉంది. ఈ ఆసుపత్రిలో ఒకరి చొప్పున వైద్యుడు, ఫార్మాసిస్ట్, డేటా ఎంట్రీ ఆపరేటర్, ల్యాబ్ టెక్నీషియన్, లాస్ట్ గ్రేడ్ సర్వీస్, ఇద్దరు స్టాఫ్ నర్స్‌తో పాటు ఈ ఆసుపత్రి పరిధిలోని సచివాలయాల్లో గల ఏఎన్ఎం, ఆశాలు పనిచేస్తున్నారు.

జిల్లాలో డాక్టర్ వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో లభించే వైద్య సేవలు..

- వైద్య పరీక్షల రకాలు : 64
- లభించే మందుల రకాలు : 172
- సగటున ఒక కేంద్రానికి వచ్చే రోగులు : 41
- ఏప్రిల్ 2022 నుంచి జులై 2023 వరకు వచ్చిన 'ఓపీ' కేసులు: 3,90,775 మంది
- ఆరోగ్య కేంద్రం స్థాయి : 10 పడకలు
- ఆరోగ్య కేంద్రం పని వేళలు : ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు

జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల వివరాలు

పట్టణం	కేంద్రాల సంఖ్య
కడప	13
ప్రొద్దుటూరు	06
పులివెందుల	02
జమ్మలమడుగు	02
బద్వేల్	03
మైదుకూరు	02
యర్రగుంట్ల	01
కమలాపురం	01
మొత్తం	30

ఆసుపత్రుల భవనాల వివరాలు

- మొత్తం భవనాలు : 30
- అందులో కొత్తగా మంజూరైనవి : 21
- కొత్త భవనాల్లో కొనసాగుతున్న ఆసుపత్రులు : 12
- పూర్తి కాని భవనాలు : 09
- అద్దె భవనాల్లో కొనసాగుతున్న ఆసుపత్రులు: 09



కార్పొరేట్ ఆసుపత్రిని తలపిస్తున్న ఆసుపత్రిలోని లోపలి భాగం

నిరంతర పర్యవేక్షణ...



పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా స్థానికులకు మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి. ప్రజలు ఇక్కడ లభించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఈ ఆసుపత్రుల్లో లభించే వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది.
– డాక్టర్ నాగరాజు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

పోషకాహారమే ఆరోగ్యానికి రక్ష

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు

కడప కోటిరెడ్డి సర్కిల్: తల్లులు, పిల్లలు సమతుల పోషకాహారాన్ని ఎంత ఎక్కువగా తీసుకుంటే అంత ఆరోగ్యంగా ఉంటారు. మాంసకృతులు సరైన మోతాదులో లేకపోయినా, విటమిన్లు ఖనిజ లోపాలు అధికంగా ఉన్నా అనారోగ్య సమస్యలు తలెత్తక తప్పవు. పోషకాహారంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 30 వరకు జిల్లాలోని అన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టులు పరిధిలో 2389 అంగన్వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.

నెల రోజులు ఏమేం చేస్తారంటే....

- మొదటి వారం తల్లిపాల ప్రాముఖ్యతపై చిన్నారుల పెరుగుదలపై పర్యవేక్షణ.
- రెండోవారం చిరు ధాన్యాలు, పెరటి తోటల పెంపకం, యోగా, స్థానికంగా లభించే ఆహారం ఆరోగ్యకరమైన జీవన శైలి
- మూడో వారం నాదేశం నామట్టి.. మొక్కలు నాటడం
- నాలుగో వారం రక్తహీనత కలిగిన గర్భిణులకు పరీక్షలు నిర్వహించడం అన్న ప్రాసన, ప్రీ స్కూల్ సంసిద్ధత, తక్కువ ఖర్చుతో పోషక విలువలు ఉన్న ఆహారం, చిరు ధాన్యాలు పరిసరాల శుభ్రత, శుద్ధ నీరు, పోషక విలువలు కోల్పోకుండా వంట చేసే విధానాలపై గర్భిణలు భాలింతలకు అవగాహన కల్పించడం తదితర వాటిపై కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

మహిళల్లో చైతన్యానికి కృషి



అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, ఆరేళ్ల లోపు చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నాం. మాసోత్సవాల్లో భాగంగా అందుబాటులో ఉండే ఆహార పదార్థాలతో, తక్కువ ఖర్చుతో పోషక విలువలు ఎందులో అధికంగా ఉంటాయో వంటకాలు చేసి ప్రదర్శిస్తాం. ఈ విధంగా మహిళలు ప్రజలను చైతన్య పరుస్తాం.
–శ్రీలక్ష్మి ఐసీడీఎస్ పీడీ కడప

కడప యార్డ్‌లైన్లలో వరుస ప్రమాదాలు

- అప్రమత్తమైన రైల్వే ఉన్నతాధికారులు
- ప్రమాదాలపై డీఆర్ఎం దృష్టి

రాజంపేట: వైఎస్సార్ జిల్లా కేంద్రమైన కడప రైల్వేస్టేషన్ యార్డ్‌లైన్లలో వరుసగా రెండు ప్రమాదాలు సంభవించాయి. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజరు గురువారం కడపకు రానున్నారు. సంఘటన స్థలాన్ని పరిశీలించనున్నారు. కొన్ని దశాబ్దాలుగా కడప గూడ్స్‌షెడ్ లైనుకు సిగ్నల్ లేకుండానే ఎగుమతులు, దిగుమతులు చేసే గూడ్స్‌రైళ్లను నడిపించుకుంటూ వచ్చారు. మంగళవారం రాత్రి తక్కువ వేగంతో వస్తున్న ఎరువుల గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. బ్రేక్‌వ్యాగిన్‌తోపాటు మరొకటి కిందకు దిగాయి. సిగ్నలింగ్ వ్యవస్థలో పాయింట్ సరిగా సెట్ కాకపోవడం వల్లనే వ్యాగిన్లు పట్టాల నుంచి దిగాయి. సిగ్నల్ ఉండి ఉంటే ఈ ప్రమాదం జరిగివుండేది కాదని నిపుణులు చెబుతున్నారు.

కడప యార్డులైనులో వరుసగా రెండు ప్రమాదాలు చోటుచేసుకోవడంతో గుంతకల్ రైల్వే డివిజనల్ మేనేజరు మనీష్ అగర్వాల్ కడప యార్డులైనుపై ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం రైల్వేయార్డు లైను పరిశీలించి, మరోసారి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేందుకు నిర్ణయాలు తీసుకోనున్నారని రైల్వే కార్మిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఈయన వెంట సిగ్నల్, ఇంజినీరింగ్ డివిజన్ స్థాయి ఉన్నతాధికారుల బృందం రానుంది

షంటింగ్ సిగ్నల్ గుర్తించలేకే..

గత నెల 9న కడప యార్డులో డెమో ప్యాసింజర్ రైలు ఎల్‌పీ లోలెవల్ షంటింగ్ సిగ్నల్‌ను సక్రమంగా గుర్తించకపోవడం వల్లే పట్టాలు తప్పడానికి కారణమైందని రైల్వేకార్మికవర్గాలో చర్చ. ఈ లైను షంట్‌సిగ్నల్ కింద ఉంటుంది. రెడ్, గ్రీన్‌లైట్లు ఉండవు. కేవలం ఎల్లోలైట్లు రెండు ఉంటాయి. సిగ్నల్ వేస్తే రెండులైట్లు వెలుగుతాయి. అయితే సాయంత్రం డెమో బ్యాక్ అవుతున్న క్రమంలో ఎదురెండ ప్రభావంతో ఎల్లోలైట్ వెలిగినట్లుగా భావించి ఎల్‌పీ రైలును కదిలించారు. పట్టాలు దిగింది. ఇప్పుడు ఈ సమస్యను పరిష్కరించే దిశంగా అధికారులు చర్యలు తీసుకోనున్నారు.



పట్టాలు తప్పిన డెమోరైలు(ఫైల్)



పట్టాలు తప్పిన ఎరువుల గూడ్స్‌రైలు

ఆరుగురిపై సస్పెన్షన్ వేటు

కడప కోటిరెడ్డి సర్కిల్: కడప రైల్వే స్టేషన్‌లో మంగళవారం రాత్రి గూడ్స్ పట్టాలు తప్పిన ఘటనలో ఆరుగురిని సస్పెండ్ చేస్తూ గుంతకల్లు రైల్వే సీనియర్ డీఓఎం శ్రావణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 9న నంద్యాల డెమో రైలు పట్టాలు తప్పింది. నెల లోపలే రెండు సంఘటనలు జరగడంతో విధుల్లో నిర్లక్ష్యం కారణంగా ఆరుగురిని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో కడప స్టేషన్ మేనేజర్ డి. నరసింహా రెడ్డి, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రమేష్ రెడ్డి, స్టేషన్ సూపరింటెండెంట్ లాల్‌బాబు సింగ్, సీనియర్, జీటీఎం ఖాసిం, పాయింట్స్ ఉమెన్ శాంతి, పాయింట్స్ మెన్ ప్రతాప్‌లను సస్పెండ్ చేశారు. అనుమతి లేకుండా ఎవరూ కడప నుంచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు.

నల్లనయ్యా.. నీ మనసెంతో చల్లనయ్యా..



ద్వారకానగర్‌లో ప్రత్యేక అలంకరణలో కృష్ణుడు

చిన్నికృష్ణ జన్మదిన వేడుకలు జిల్లా అంతటా బుధవారం ఘనంగా జరిగాయి. చిలిపి చేష్టల చిన్నారి క్రిష్ణయ్యను విశేష అలంకారంలో చూసేందుకు భక్త జనం ఉదయం నుంచి ఆలయాల వద్ద బారులు తీరారు. ఈ సందర్భంగా పెద్దలు తమ చిన్నారులకు క్రిష్ణుడు, గోపెమ్మలుగా అలంకరించారు. సాక్షాత్తు నల్లనయ్యను చూసినంత ఆనందం పొందారు. – కడప కల్చరల్



ద్వారకానగర్ కృష్ణాలయంలో స్వామివారి దర్శనానికి క్యూలో నిలుచున్న భక్తులు

ఆరోగ్యమాత తిరుణాళ్లకు వేళాయె..



ప్రత్యేక అలంకరణలో ఆరోగ్యమాత

కడప నగరం రైల్వేస్టేషన్ వద్దగల ఆరోగ్యమాత తిరుణాళ్లకు వేళయింది. పుణ్యక్షేత్ర నవదిన ఉత్సవాలు బుధవారంతో ముగిశాయి. గురు, శుక్రవారాల్లో ఆ క్షేత్రంలో భారీగా తిరుణాళ్ల నిర్వహిస్తారు. ఇందుకోసం నిర్వాహకులు చర్చి ఆవరణలో తిరుణాళ్లకు రానున్న భక్తులకు అవసరమైన వసతులు కల్పించారు. ఆరోగ్యమాత గ్రామోత్సవం, నాటకాలను ప్రదర్శించనున్నారు. చర్చి వెలుపల దుకాణాలను ఏర్పాటు చేశారు. నవదిన ముగింపు ఉత్సవాల్లో భారీగా విశ్వాసులు పాల్గొన్నారు. -కడప కల్చరల్



నవదినోత్సవాల ముగింపులో పాల్గొన్న విశ్వాసులు

ప్యాసెంజర్ రైళ్ల ఆలస్యం



ములకలచెరువు: తిరుపతి – గుంతకల్లు మీదుగా నడిచే రెండు ప్యాసెంజర్ రైళ్లు బుధవారం ఆలస్యంగా నడిచాయి. తిరుపతి నుంచి గుంతకల్లుకు వెళ్లే రైలు ఉదయం 10.43 గంటలకు ములకలచెరువు రైల్వేస్టేషన్‌కు రావాల్సి ఉండగా మధ్యాహ్నం 2.43 గంటలు వచ్చింది. కదిరి దేవరపల్లి నుంచి తిరుపతికి నడిచే రైలు 10.49 గంటలకు రావాల్సి వుండగా 12.49 గంటలకు వచ్చింది. రెండు గంటల ఆలస్యం. రైళ్ల ఆలస్యంగా నడవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.



మహిళ ఆత్మహత్యాయత్నం



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న పద్మ

ఒంటిమిట్ట : ఒంటిమిట్టలో విష ద్రావణం తాగి వివాహిత పద్మ (35) బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బంధువులు, స్థానికుల వివరాల మేరకు.. మాడా వీధిలో నివాస ముటున్న నారి హరినారాయణ భార్య పద్మ కొన్నేళ్లుగా కుటుంబసమస్యలతో బాధపడుతున్నారు. బుధవారం విష ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యులు, స్థాని కులు కడప రిమ్స్‌కు తరలించారు. పోలీసుల వివరాలు కోరగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

FORM NO. 14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER - I/II
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 1)
3rd Floor, Triveni Complex Abids, Hyderabad-500001.

DEMAND NOTICE
NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.
RC/1006/2018 31-08-2023
Andhra Bank
Versus
Ms Variegate Projects Pvt. Ltd.
To
(CD 1) Ms Variegate Projects Pvt Ltd. Plot No.438, Road No.80, Phase 3, Jubilee Hills, Hyderabad.
(CD 3) Gunreddy Ravindranath Reddy, H.No.3-74, Kasunur Village, Simhadripuram Mandal, Kadapa District, Andhra Pradesh-516454 Cuddapah, Andhra Pradesh.
(CD 6) Kotimreddy Anitha W/o. Kotimreddy Sridhar Reddy, Plot No.255 & 256, Flat No. 5A, Doyen Habitat Apartment Srinagar Colony, Hyderabad-500073, Hyderabad, Telangana
(CD 7) Madala Saikumar S/o. Late Madala, Ramalingeswara Rao, Flat No.404, 416-47, Creative Avenue Apartments, Marridpalem, Vuda Layout, Visakhapatnam, Andhra Pradesh.
(CD 8) Ms Variegate Hotels India Pvt Ltd Plot No.564-A/17, 3rd Floor, Serenity Work Space, Road No.92, Jubilee Hills, Hyderabad-96, Telangana, Hyderabad, Telangana.
(CD 9) Ms Variegate Logistics And Warehousing Company, Plot No.436, Phase-II, Road No.80, Jubilee Hills, Hyderabad-500033, Hyderabad, Telangana.
This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Hyderabad (DRT 1) in OA/514/2017 an amount of Rs.39,61,53,208.73 (Rupees Thirty Nine Crores Sixty One Lakhs Fifty Three Thousands Two Hundred Eight And Paise Seventy Three Only) along with pendentelite and future interest @ 12 % w.e.f. // till realization and costs of Rs 0 (Only) has become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.
4. You are hereby ordered to appear before the undersigned on 25/09/2023 at 10:30 a.m. for further proceedings.
5. In addition to the sum aforesaid, you will also be liable to pay: (a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings. (b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.
Given under my hand and the seal of the Tribunal, on this date: 31/08/2023
P.P Recovery Officer
DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 1)

అన్నదాతల ఆశలు కూల్చేశారు

రెండు గుట్టల మధ్య పరచుకున్న అందాల అన్నపూర్ణ.. మూడు నియోజకవర్గాలకు ఆయువుపట్టు.. వేల ఎకరాలకు సాగునీరు..మూడు నియోజక వర్గాల వరప్రసాదం.. ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. ఏడాది కిందట పరుగు అందుకున్న పనులు.. ఉన్నపాటుగా నిలిచిపోయాయి. తమ పొలాల సస్యశ్యామలం అవుతాయని భావించిన రైతులు.. ఇపుడు టీడీపీ అధినేత చంద్రబాబు.. పథకం ప్రకారం ట్రిబ్యునల్‌లో కేసు వేయించి పనులకు అడ్డుకట్ట వేశారంటూ మండిపడుతున్నారు. ఒక వైపు జలాశయం పనులను అడ్డుకుంటూ.. మరో వైపు నీటి ప్రాజెక్టుల పేరుతో యాత్ర చేయడంపై భగ్గుమంటున్నారు.

- రూ.759 కోట్లతో ముదివేడు జలాశయం పనులు
- నిర్మాణం పూర్తయితే 35 వేల ఎకరాలకు సాగునీరు
- పనులను టీడీపీ అడ్డుకోవడంపై రైతుల ఆగ్రహం



దాదాపుగా పూర్తయిన మరో కట్టకు నిర్మాణ పనులు

కురబలకోట : అన్నమయ్య జిల్లా మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలనే ఉన్నత లక్ష్యంతో కురబలకోట మండలం ముదివేడు వద్ద రూ. 759 కోట్లతో జలాశయం నిర్మాణం చేపట్టారు. 2.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో జలాశయం పనులు చేపట్టేందుకు ఇప్పటివరకూ 1074 ఎకరాల్లో భూసేకరణ పూర్తి చేశారు. ప్రధాన కట్ట నుంచి రెండు కిలోమీటర్ల వరకు కుడి, ఎడమ కాలువలు, తూము, మరో కట్టకు ఒక కాలువ నిర్మించాలని తలపెట్టారు. పిచ్చలవాండ్లపల్లె అప్పాలమ్మ చెరువు పరీవాహక ప్రాంతంలో ఏడాది కిందట పనులు మొదలుపెట్టి సగం మేర పూర్తి చేశారు. 35 వేల ఎకరాల ఆయకట్టు సాగు చేయవచ్చునని ఆశలు పెంచుకున్న రైతులు.. పనులను అడ్డుకుని ట్రిబ్యునల్‌లో చంద్రబాబు పథకం ప్రకారం కేసు వేయించడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జలాశయం పనులను అడ్డుకున్న పాపం ఊరికేపోదని మండిపడుతున్నారు. నీటి ప్రాజెక్టుల పరిశీలనలో భాగంగా యాత్ర చేస్తుండగా వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి రైతులు చంద్రబాబును ఈ విషయంపై నిలదీసిన సంఘటన దీనికి అద్దంపడుతోంది.

నిర్వాసితులకు వెన్నుదన్నుగా ప్రభుత్వం

భూ నిర్వాసితులకు ఆదుకోవడంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముందుంది. ఎకరాకు రూ. 12.50 లక్షల నష్ట పరిహారం ఇస్తున్నారు. దిగువశీతివారిపల్లె, కొత్తపల్లె, ముదివేడు, రాజీవ్ కాలనీ, చౌటగుంటపల్లె, దిన్నెమీదపల్లె గ్రామాలకు చెందిన 350 కుటుంబాల వారి భూములు జలాశయం కింద కోల్పోయినా, వీరందరికీ సంతృప్తికరంగా ప్రభుత్వం పరిహారం ఇవ్వడంతోపాటు పునరావాసం కల్పించడానికి చర్యలు చేపట్టింది. రైతులంతా రిజర్వాయర్ ఎప్పుడు పూర్తవుతుందాయని వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

మూడు నియోజకవర్గాలకు మేలు



తంబళ్లపల్లెతో పాటు మదనపల్లె, పీలేరు నియోజకవర్గాలకు ముదివేడు జలాశయం వరం. ఆదాయ వనరులు పెరుగుతాయి. ప్రభుత్వం జలాశయాలు నిర్మిస్తూ పంటలు పండించాలని చూస్తుంటే అడ్డుకుంటున్నారు. రైతులకు మేలుచేసే ముదివేడు, పుంగనూరు నియోజకవర్గంలోని ఆవులపల్లె, నేతిగుంటపల్లె రిజర్వాయర్ పనులను అడ్డుకు ని చంద్రబాబు ఆనందం పొందుతున్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకపోయారు.

- పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎంపీ, రాజంపేట

బాబుపై రైతుల ఆగ్రహం



కరవు రైతుల కష్టాలు తీర్చేందుకే జలాశయాలు నిర్మిస్తున్నారు. రూ.100 కోట్ల మేర భూ నిర్వాసితులకు నష్టపరిహారం రైతుల బ్యాంకు ఖాతాలకు జమకానుంది. ఇపుడు రిజర్వాయర్‌ను అడ్డుకోవడానికి చంద్రబాబుకు మనసెలా వచ్చిందో మరి. అంగళ్లు, పుంగనూరు, భీమవరంలోనూ చంద్రబాబుపై అసహనంతో దాడులు చేయించడం ఆయన వైఖరిని సూచిస్తోంది.

-పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్యే, తంబళ్లపల్లె

పనులను అడ్డుకోవడం తగదు



ముదివేడు జలాశయం ప్రత్యక్షంగా, పరోక్షంగా వేల మందికి జీవనాధారం అవుతంది. నియోజకవర్గ చరిత్రలో ఇదో మహా ఘట్టం. రిజర్వాయర్లు చేపట్టాలనే ధ్యాస చంద్రబాబుకు లేదు. నిర్మిస్తున్న వాటిని ఎలా అడ్డుకుంటారు.. పైగా ఒకవైపు ప్రాజెక్టుల యాత్ర చేస్తూ జలాశయం పనులను అడ్డుకోవడం తగదు. మూడు నియోజకవర్గాల రైతులు ఆగ్రహిస్తున్నారు.

- సురేంద్రనాథ్,
పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, తంబళ్లపల్లె

నిన్ను నమ్మేదెవరు బాబు



రైతులకు సాగునీరు, మహిళలకు తాగునీటి జలాశయం నిర్మాణంతో తీరుతాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. తంబళ్లపల్లెకు గుండెకాయలా మారి పచ్చని పంటలతో రైతులు అభివృద్ధి చెందుతారు. బహుళార్థ రిజర్వాయర్‌ను అడ్డుకున్న చంద్రబాబు ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసిగా చెప్పుకోడానికే సిగ్గు చేటుగా ఉంది.

-బైసాని జ్యోతి, జడ్పీటీసీ,
కురబలకోట మండలం

రైతుల ద్రోహి



తంబళ్లపల్లె మండలంలోని పెద్దేరు ప్రాజెక్టు కన్నా ముదివేడు జలాశయం పెద్దది. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది. బోటింగ్ ఏర్పాటు చేస్తారు. మరోవైపు మత్స్య సంపద పెంపొందుతుంది. పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాల నీటి మట్టం పెరుగుతుంది. ఇలాంటి దాన్ని అడ్డుకున్న చంద్ర బాబు రైతుల ద్రోహి కాదా.

- ఎం.అనిత, ఆర్టీకే చైర్ పర్సన్,
బి.కొత్తకోట మండలం

పనులను అడ్డుకోవడం దారుణం



కొండల మధ్య జలాశయం ఆహ్లాదాన్నిస్తుంది. చినుకు పడితేనే గొంతు తడిచేది. శాశ్వతంగా సాగు, తాగునీటి సమస్య తీరుతుంది. బోటింగ్, బృందావన్ గార్డెన్ ఏర్పడుతుంది. పర్యాటకుల తాకిడి ఉంటుంది. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుంది. కరవు, కాటకాలు దూరమవుతాయి. తంబళ్లపల్లె చరిత్ర పుటల్లో చెరిగిపోని సంతకంగా నిలచిపోయే పనులను అడ్డుకోవడం దారుణం.

-ఎస్. నీలోఫర్, సర్పంచ్, తంబళ్లపల్లె

ఎంసీఏకు పెరిగిన డిమాండ్

- గతేడాది కేవలం 2,790 సీట్లకు మాత్రమే అనుమతి
- 2023-24 విద్యా సంవత్సరానికి 5,640 సీట్ల భర్తీకి పచ్చజెండా

అనంతపురం : జేఎన్‌టీయూ అనంతపురం పరిధిలోని రాయలసీమ, ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లో మొత్తం 68 కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహించడానికి ఉన్నతాధికారులు అనుమతి ఇచ్చారు. 2023-24 విద్యా సంవత్సరానికి 43 ఇంజినీరింగ్ కళాశాలల్లో, 2 ఇంటిగ్రేటెడ్ కళాశాలలు, 23 స్టాండలోన్ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఎంబీఏ మొత్తం 9,912 సీట్లు, ఎంసీఏ 5,640 సీట్లు భర్తీ చేసుకోవడానికి అనుమతి లభించింది. గతేడాది ఎంసీఏ సీట్లు 2,790 మాత్రమే కేటాయించగా, తాజాగా 5,640 సీట్లు కావాలని కోరారు. ఈ మేరకు ఏఐసీటీఈ నుంచి అనుమతి తెచ్చుకోగా, ఇందుకు జేఎన్‌టీయూ అనంతపురం ఆమోదం తెలిపింది. ఎంబీఏ గతేడాది 8,757 సీట్లు ఉండగా, తాజాగా 9,192 సీట్లకు పెంపుదల చేశారు. ఎంబీఏ నామమాత్రంగా పెరగగా, ఎంసీఏ కోర్సుల్లో సీట్లు భారీగా పెరగడం విశేషం. నంద్యాలలో ఒక ఎంబీఏ కళాశాలకు ఈ ఏడాది అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆ కళాశాల అడ్మిషన్లు రద్దు చేశారు. ఇంజినీరింగ్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్సెస్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో ఎంసీఏ కోర్సుకు ప్రాధాన్యత ఏర్పడింది.

ఐసెట్ కౌన్సెలింగ్ షురూ..

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ తరువాత అత్యంత ప్రాధాన్యం ఉన్న ఐసెట్ -2023 కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ఖరారు చేశారు. ఏపీ ఐసెట్‌ను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం పకడ్బందీగా నిర్వహించి ఫలితాలను విడుదల చేసింది. గురువారం కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఈ నెల 8 నుంచి 14 వరకు వెబ్ కౌన్సెలింగ్ కోసం రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉంటుంది. 9 నుంచి 16వ తేదీ వరకు సర్టిఫికెట్ల పరిశీలన, 12న ప్రత్యేక కేటగిరి విద్యార్థులకు సర్టిఫికెట్ల పరిశీలన, 19 నుంచి 21 వరకు వెబ్ ఆప్షన్ల నమోదు, 22న వెబ్ ఆప్షన్ల మార్పునకు అవకాశం కల్పిస్తారు.

సూదులు గుచ్చి.. చంపేశారు

ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితుడి అరెస్టు



నిందితుడు కిషోర్ అరెస్ట్ చూపుతున్న సీఐ మోహన్‌రెడ్డి

పీలేరురూరల్ : తమ పరిచయాలకు అడ్డుగా ఉన్నాడని.. ఆటోలో వెళ్తున్న వ్యక్తికి విషం నింపిన సూదులు గుచ్చి హత్యకు పాల్పడిన ఉదంతాన్ని పోలీసులు ఛేదించారు. నిందితుడి అరెస్టు చూపుతూ విలేకరుల సమావేశంలో సీఐ మోహన్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. ఇందిరమ్మ కాలనీకి చెందిన సుధాకర్ (37) బతుకుదెరువు కోసం కువైట్‌కు వెళ్లాడు. అతడి భార్యతో పీలేరు పట్టణం ఆర్టీసీ నల్లగుట్టలో నివాసముంటున్న తైదులకిషోర్ (32) పరిచయం పెంచుకున్నారు. అయితే సుధాకర్ ఇటీవల కువైట్ నుంచి తిరిగివచ్చి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. తమ పరిచయాలకు అడ్డుగా ఉన్న సుధాకర్‌ను చంపేందుకు కిషోర్ తిరుపతి, చెన్నైలోని కొందరితో కలిసి కుట్ర చేశారని సీఐ తెలిపారు. ప్రణాళిక ప్రకారం ఆగస్టు 31న ఉదయం 9 గంటలకు ఆటోలో తన కుమార్తెను తీసుకుని సుధాకర్ కోటపల్లె బాలికోన్నత పాఠశాల వెళ్లినట్లు తెలుసుకున్నారు. సుధాకర్ తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు బస్టాండ్ వద్ద వదలాలని ఆటో ఎక్కారు. వెనుక వైపు కూర్చున్నట్లు నటించి సుధాకర్ భుజంపై విషం నింపిన సూదులు గుచ్చి వెళ్లిపోయారు. కొద్ది సమయానికి విష ప్రభావంతో సుధాకర్ మరణించాడు. మృతుడి భార్య అశ్విని ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ప్రధాన నిందితుడైన తైదుల కిషోర్ (32)ను స్థానిక తిరుపతి రోడ్డు మార్గం వద్ద అరెస్టు చేసినట్లు సీఐ వివరించారు. తిరుపతికి చెందిన ఉమ, చందు, సునీల్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ తెలిపారు. ఎస్ఐ నరసింహుడు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థిని అదృశ్యం

మదనపల్లె : ఇంజనీరింగ్ విద్యార్థిని అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఇన్‌చార్జి తెలిపారు. పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీకి చెందిన విద్యార్థిని(19) అంగళ్లులోని ప్రైవేటు కళాశాలలో చదువుతోంది. మంగళవారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి సాయంత్రం వరకు తిరిగిరాలేదు. కుటుంబసభ్యులు గాలించినా ఆచూకీ తెలియకపోవడంతో మంగళవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదుచేశారు. కేసు నదర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహబూబ్‌బాషా తెలిపారు.

ఇద్దరికి అస్వస్థత

మదనపల్లె : బి.కొత్తకోటకు చెందిన వెంకటరమణ భార్య నారాయణమ్మ(40) పొలం వద్ద పనులు చేస్తుండగా పాముకాటుకు గురైంది. అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు మదనపల్లె ఆస్పత్రికి తరలించారు. అదే విధంగా ములకలచెరువు మండలం పెద్దపాళెంకు చెందిన సులేమాన్ (60) పొలం వద్ద పాము కాటుకు గురికాగా కుటుంబసభ్యులు మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

నేత్రదానం.. మహాదానం



మాట్లాడుతున్న కడప మేయర్ సురేష్‌బాబు

రాజంపేట టౌన్ : నేత్రదానం.. మహాదానమని కడప మేయర్ సురేష్ బాబు పేర్కొన్నారు. జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆకేపాటి ఎస్టేట్‌లో ఏర్పాటుచేసిన మెగా కంటి వైద్య శిబిరం బుధవారం ముగిసింది. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 1038 మందికి చెన్నైకు చెందిన ప్రముఖ శంకర నేత్రాలయ వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ఆకెపాటి ఎస్టేట్‌లోనే 238 మందికి రెండు ప్రత్యేక వాహనాల్లో శస్త్ర చికిత్సలు చేశారు. పదిరోజులపాటు జరిగిన శిబిరంలో అమర్‌నాథ్‌రెడ్డి రోగులకు భోజనం, వసతి కల్పించారు. బుధవారం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథి సురేష్‌బాబు మాట్లాడుతూ అమర్‌నాథ్‌రెడ్డి తన స్వస్థలంలో నేత్ర వైద్యం అందించేందుకు ఒక పెద్ద భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తన సేవాకార్యక్రమాలకు దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి స్ఫూర్తి అన్నారు. సేవ చేయడంలోనే తనకు మానసిక సంతృప్తి, ఆనందం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, డీలర్ సుబ్బరామిరెడ్డి, గుండు మల్లికార్జునరెడ్డి, పోలి మురళీరెడ్డి, దాసరి పెంచలయ్య, మలిశెట్టి శ్రీనివాసులుగౌడ్, రెడ్డిమాసి రమేష్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1927]

SERVICE

వధువు కావలెను
■ దూదెకుల (చెవి పోగు) B.Tech ఎత్తు 5'9' వైట్, సౌదీ అరేబియా (రియాద్) సామ్‌సంగ్ కంపెనీలో ప్లానింగ్ మేనేజర్‌కు వధువు (B.Tech, డిగ్రీ) కావలెను. 9966985874. [C-777034]

CHANGE OF NAME
■ I, NAGINENI MALLISWARI (OLD NAME), H.No. 4/87, KOLLAVARIPALLI (V), MITTAMEDAPALLI (P), RAJAMPET (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME NAGIN NI MALLESWARI (NEW NAME), W/o. NAGIN NI VENKATESH. [C-1870]

BUSINESS OFFER
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221536]
■ మేము మీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి పెట్టుబడి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము. అలాగే ఏజెంట్లను కూడా ఆహ్వానిస్తున్నాము Ph: 9092692403 [HA-160]

WANTED
■ ప్రముఖ ద్విచక్ర వాహన షోరూంలో పని చేయుటకు అనుభవం గల సర్వీస్ సిబ్బంది, అడ్వైసర్, మెకానిక్స్, టెలికాలర్స్, వాషింగ్ బాయ్స్ కావలెను. Place: కడప, రాజంపేట, కోడూరు, కమలాపురం, సంప్ర: 9000855789, 8885573321. [C-777051]
■ Unmarried Gent Warden to work in School (T.K.R. Jeevan Jyothi) Near RTC Busstand, Jammalamadugu, Contact No. 96037 37014, D.C. Guru Sekhar. [C-777230]
■ C.K.Plyawood Shop నందు పనిచేయుటకు Tally నందు అనుభవం గల్గిన అకౌంటెంట్ మరియు సూపర్ వైజర్స్ కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం, ప్రొద్దుటూరు. సంప్ర: 9440490804. [C-777236]
■ కష్టలిస్ట్ కాదు.VIPఇంట్లోపెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 12000-35000/- ఫ్రీ రూమ్+ భోజనం. Hyd. ఫోన్ : 9391753308. [HA-576]
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+ భోజనం, జీ: 18K. ఏజెంట్ కమీషన్ 3K ఫోన్ : 9848571888 [HA-569]
■ అనుభవజ్ఞులైన వాల్ పెయింటర్‌లు, చిత్రకారులు మరియు సూపర్‌వైజర్‌లు కావలెను ఒక థీమ్‌తో బిల్డింగ్ ముందు భాగమును వాల్ పెయింటింగ్ చేసి వాటిపై లోగోలను వేయటానికి జిల్లాల వారీగా అనుభవజ్ఞులైన వాల్ పెయింటర్‌లు మరియు ఆర్టిస్టులు కావలెను (వ్యక్తులుగా లేదా గ్రూపులుగా). ఈ పనిని పర్యవేక్షించడానికి సూపర్ వైజర్‌లు కావలెను. ఆసక్తి కలవారు ఈ నెంబరులో వెంటనే సంప్రదించండి. Ph: 9652456789 [HA-232]

■ ప్రముఖ ప్రసిద్ధి గాంచిన కంపెనీలో Team Leaders గా ప్రొద్దుటూరులో పనిచేయుటకు Male/Female కావలెను.Qul:Any Degree,9440351657. [T-1225266]
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్/ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర।। 8885486421 [G-751656]
■ JOB VACANCY: TIK PVT. LTD. Age: 18 to 45 yrs, Qul: 10th to Any Degree, Salary: 18000/- to 25000/- Contact: ✆ 9346416039 [T-1225473]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

పాలెగాళ్ల వారసులకు పెన్షన్ పెంచాలి



కార్యక్రమంలో పాల్గొన్న పాలెగాళ్ల వారసులు

కడప సెవెన్ రోడ్స్ : పాలెగాళ్ల వారసులకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్(తవర్జీ)మొత్తాన్ని పెంచాలని ఆంధ్ర ప్రదేశ్ పాలెగార్ల వారసుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు వై.కేశవులనాయుడు అన్నారు. వైఎస్‌ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో తొలుత ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు సమర్పించారు. అనంతరం వై.కేశవుల నాయుడు మాట్లాడుతూ తమ పూర్వీకులు గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడారన్నారు. దత్త మండలాల ప్రిన్సిపల్ కలెక్టర్ థామస్ మన్రో తమ భూములు లాక్కొని తవర్జీ ఏర్పాటు చేశారని తెలిపారు. అప్పట్లో ఆయన ఏర్పాటు చేసిన పెన్షన్ మొత్తమే నేటికీ వస్తోందన్నారు. ఇప్పటి జీవన వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పెంచాలని కోరారు. పాలెగాళ్లు నిర్మించిన దేవాలయాల కమిటీలో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కె.జానకి రఘు, గౌరవాధ్యక్షుడు చిట్టేచర్ల రెడ్డెప్ప నాయుడు, ఉపాధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, నంద్యాల జిల్లాకు చెందిన కె.విజయవర్మ, జాయింట్ సెక్రటరి ఎస్. వెంకటేశ్వర్లు బలరామయ్య, కె. సుబ్బయ్య నాయుడు, సోమ శేఖర్, మంగమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో ఒకరి మృతి

చాపాడు : గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో కుచ్చుపాప గ్రామానికి చెందిన ఆర్ల చెన్నకృష్ణ(40) మృతిచెందారు. పోలీసుల వివరాల మేరకు కుచ్చుపాప గ్రామానికి చెందిన చెన్నకృష్ణ కొన్నేళ్లుగా చాపాడులో దుకాణం వద్ద పనులు ముగించుకుని రాత్రి బైక్‌లో ఇంటికి వెళ్తున్నారు. కొత్తరాజువారిపేట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొంది. తీవ్రంగా గాయపడిన చెన్నకృష్ణను ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. మృతుడికి భార్య జయలక్ష్మమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని మండల అధ్యక్షుడు తెలిదేల లక్షుమయ్య అన్నారు.

యువకుడు ఆత్మహత్యాయత్నం

ములకలచెరువు : మద్యం తాగవద్దంటూ మందలించారని మనస్థాపం చెందిన యువకుడు బుధవారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు... మండలంలోని పాతములకలచెరువులో నివాసముంటున్న వెంకట రమణ కుమారుడు రవితేజ(28) కమ్మీ పనులు చేస్తూ భార్య, పిల్లలు, తల్లిదండ్రులను పోషిస్తున్నాడు. ఇటీవల వచ్చిన డబ్బు నిత్యం మద్యం తాగేందుకు ఖర్చు చేస్తుండడంతో తండ్రి వెంకటరమణ, భార్య లక్ష్మీ భవాని మందలించారు. మనస్థాపానికి గురైన రవితేజ పురుగుల మందు తాగి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబసభ్యులు గమనించి 108 సాయంతో మదనపల్లె ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు జైలుకెళ్లడం ఖాయం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి

కమలాపురం : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రూ.118 కోట్లు ముడుపులు తీసుకున్న కేసులో జైలు కెళ్లడం ఖాయమని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రెండెకరాల ఆసామిగా ఉన్న చంద్రబాబు వేల కోట్ల రూపాయలకు అధిపతి ఎలా అయ్యాడని ఆయన ప్రశ్నించారు. 14 ఏళ్లకు పైగా ఆయనకు ప్రజలు అవకాశం ఇస్తే బినామీలు, కుటుంబ సభ్యుల బాగు కోసమే నిధులు వినియోగించాడన్నారు. ముడుపుల వ్యవహారం సీఎం రమేష్ ఇంటిపై ఐటీ దాడి జరగడంతో మొదలైందన్నారు. అమరావతిలో అసెంబ్లీ, సెక్రటేరియట్ పనుల అప్పగింత కోసం రూ.118 కోట్లు చంద్రబాబుకు అందాయని సాక్ష్యాధారాలతో సహా ఐటీ శాఖ అధికారులు తాఖీదులు అందించారన్నారు. ఇప్పటికే 18 కేసుల్లో స్టే తెచ్చుకున్న చంద్రబాబు ఈసారి జైలుకు వెళ్లడం ఖాయం అన్నారు. ఫైబర్ నెట్‌లో రూ.300 కోట్ల అవినీతి జరిగిందని, అమరావతి పేరుతో చంద్రబాబు చేసిన రియల్ ఎస్టేట్ గురించి ప్రజలందరికీ తెలుసునని అన్నారు. సొంత మీడియా ద్వారా ఇతరులపై బురద జల్లడం పనిగా పెట్టుకున్న చంద్రబాబు రాబోయే కాలంలో జీరో కావడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్ రెడ్డి, ఎస్‌సీ. పుల్లారెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

మదనపల్లె : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పిలుపునిచ్చారు. 'రాష్ట్రాన్ని రక్షించుకుందాం - దేశాన్ని కాపాడుకుందాం' నినాదంతో ఆగస్టు 17న విశాఖలో ప్రారంభమైన సీపీఐ బస్సు యాత్ర బుధవారం మదనపల్లెకు చేరుకుంది. జిల్లా సీపీఐ కార్యదర్శి పీఎల్.నరసింహులు అధ్యక్షతన పట్టణంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి బస్సుయాత్రకు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగసభలో రామకృష్ణ మాట్లాడుతూ...హంద్రీ-నీవా, గాలేరు-నగరి ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. 28 రాజకీయపక్షాలు కూటమిగా ఏర్పడి ఇండియా పేరుతో ముందుకు వస్తుండడంతో భయపడిన ప్రధాని దేశం పేరు మార్చేందుకు సిద్ధమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో సీపీఐ సహాయకార్యదర్శి సత్యనారాయణమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య, ఎస్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి దుర్గాభవాని, అధ్యక్షురాలు జయలక్ష్మి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, రామాంజనేయులు, లెనిన్‌బాబు, తోపుకృష్ణప్ప, సాంబశివ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించాలి

రాయచోటి అర్బన్ : రాష్ట్రంలో విరివిగా పరిశ్రమలు ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ కోరారు. పట్టణంలోని బస్టాండు కూడలిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు మీటర్లు బిగించే కార్యక్రమాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు లాభం కలిగించే పనులు చేపడుతున్నారే తప్ప పేదలకు మేలుచేసే పనులు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈశ్వరయ్య, కాంగ్రెస్ పార్టీ నేత తులసి రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథనాయక్, తదితరులు పాల్గొన్నారు.